# నీతిని గూర్చి దేవుడు ఏమి చెప్పుచున్నాడు?

నీతిని గురించి దేవుడు ఏమి ప్రకటిస్తున్నాడో దానిని గూర్చి మనమెందుకు లెక్క చెయ్యాలి?

**ప్రియ స్నేహితుడా!**

దేవుడు ప్రపంచమంతటిపై అధికారము కలిగియున్నాడు. *ప్రకటన 20:12* "మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని" అని తెలుపుతుంది. ఈ దేవుడు *1 కొరింథీ 6:9* లో "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా?" అని చెప్పుచున్నాడు. గనుక దేవుడు నీతిని గురించి ఏమి చెప్పుచున్నాడో తెలుసుకొనుట ప్రాముఖ్యము. మనము నిత్యము దేవుని ఎదుట నిలుచు విషయము నీతిపై ఆధారపడియుంది.

**బైబిలు గ్రంథములో** మూడు రకములైన నీతిని గూర్చి తెల్పబడింది.

మొదటిది: **అనీతి**

"ఇందునుగూర్చి వ్రాయబడిన దేమనగా నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" *(రోమా 3:10,11)*. "సకల దుర్నీతియు పాపము" *(1 యోహాను 5:17)*. "సత్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాషగల వారందరును శిక్షావిధి

పొందుదురు" *(1 థెస్స 2:12)*. "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులుకానేరరు" *(1 కొరింథీ 6:9)*. "మనుష్యులందరు దేవుని దృష్టిలో అనీతిమంతులు. అందరును పాపమును చేసి దేవుని మహిమను పొందలేక పోయారు" *(రోమా 3:23)*. పాపమంటే దేవుని మీద తిరుగుబాటు చేయుట. దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించుట. దేవుడు కోరిన లేక ఎదురు చూచిన దానిని నెరవేర్చలేక పోవుట.

అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోయారని దేవుడు తెల్పుచున్నాడు. ఈ విధంగా మానవుడు దేవుని ఎదుట అపరాధి, అనీతిమంతుడై యున్నాడు.

## రెండవది: స్వనీతి

"మన నీతిక్రియలన్నియు మురికి గుడ్డల వలెనాయెను" *(యెషయా 64:6)*. మానవుడు దేవునికి సమర్పించగల పనులన్ని మురికితో కూడినవై దేవునికి అంగీకారము కావు. మానవుడు దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినప్పుడు ఏదేను తోటలో ఏమైతే కోల్పోయాడో దానిని పూరించడానికి మానవులు ఎన్నో ప్రయత్నాలు చేసారు. గాని స్వనీతితో కూడిన కార్యాలు దేవునిచే అంగీకరించ బడవు. మనుష్యుడు ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగ తీర్చబడడని ఎరుగుదుము *(గలతీ 2:16)*. ధర్మ శాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా ధర్మశాస్త్ర గ్రంథమందు

వ్రాయబడిన విధులన్నియు చేయుట యందు నిలకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడి యున్నది *(గలతీ 3:10)*. ఈ లోకములోని మతాలన్నీ కూడ దేవున్ని సంతోషపర్చుటకు ప్రయత్నిస్తున్నాయి. అయితే మానవుని శోకం, ఆచారాలు ఎన్నడు కూడ పరిశుద్ధ దేవునిచే అంగీకరించ బడగలంత మంచివి కావు. “మనుష్యుడు యేసుక్రీస్తు నందలి విశ్వాసము వలననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తు నందు విశ్వాసముంచియున్నాము. ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు” *(గలతీ 2:16)*.

మూడవది: **దేవుని నీతి**

అనీతి అంగీకరించబడదు మరియు స్వనీతి దేవుని దృష్టిలో ఎంతో ఘోరమైనది. ఒకవ్యక్తి దేవునిదృష్టిలో ఎలాగు నీతిమంతుడుగా తీర్చబడగలడు? ఒక వ్యక్తి ఏలాగు దేవుని నీతిని పొందగలడు?

దేవుని నీతి ఆరోపించబడాలి. ఆరోపించుట అంటే వేరొక వ్యక్తి లెక్కలోచేర్చుట. దేవుడు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నీతిద్వారా తన నీతిని అనుగ్రహిస్తాడు. “ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది” *(కొలస్స 1:14)*. “అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను”. మన ప్రభువైన

యేసును మృతులలో నుండి లేపిన వానియందు విశ్వాసముంచిన అది మనకు ఆరోపించబడును *(రోమా 4:22,24)*. "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" *(రోమా 4:25)*. ఒక పాపి పాపమును గూర్చి దైవచిత్తానుసారమైన దుఃఖము కలిగి, పశ్చాత్తాపబడి, స్వనీతిని వీడి, సిలువ వేయబడిన క్రీస్తునందు విశ్వాస ముంచిన రక్షించబడును. ఇది దేవుడు తెలియపరచిన సువార్త. మన పాపముల కొరకు చనిపోయిన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా దేవుని ఎదుట మనము నీతిమంతులమగుదుము.

స్నేహితుడా! ఈ కరపత్రిక దేవుని మంచితనాన్ని బట్టి నీకు చేరింది. నీవు దేవుని కలుసుకొనుటకు సిద్ధపడ తావా? లేక దానిని అంగీకరించుటకు ఆలస్యమగునంతవరకు వాయిదా వేస్తావా? నీ పాపమును వీడి నేడే యేసుక్రీస్తును నీ హృదయము లోనికి రమ్మని అడుగుము. "మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురని" లూకా 13.3 లో తెల్పబడింది.

*ఆర్.యం. బేన్*

**FELLOWSHIP TRACT LEAGUE**
P.O. BOX 164 • LEBANON, OH 45036
www.fellowshiptractleague.org © Tract 5431 (Telegu)
All tracts free as the Lord provides. Not to be sold.